
https://vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 08
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
శనివారం / మార్చి 11 / 2023
https://vijayamdaily.com








# పొంగులేటికి 'దయ' చూపడం లేదా..!

## ఆయన దూరమైనట్టేనా..? 'హ్యాండ్' ఇస్తున్నారా..?

- 12న సత్తుపల్లిలో పొంగిలేటి ఆత్మీయ సమ్మేళనం
- ఏర్పాట్లలో నిమగ్నమైన మువ్వ
- 10 నుంచి 15 వేల మంది హాజరవుతారని అంచనా
- పొంగులేటి గూటిలో ఏం జరుగుతోంది..?

(సత్తుపల్లి-విజయం న్యూస్): మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి స్వంత నియోజకవర్గం.. స్వస్థలం కూడా..? ఇతర నియోజకవర్గాలకంటే భిన్నంగా ఇక్కడ ఆయన సభ నిర్వహించాలి..ఇతర నియోజకవర్గాలేమో కానీ ముందస్తుగా ఆయన స్వంత నియోజకవర్గం కాబట్టి ఎవరు ఊహించని విధంగా ఇక్కడ ఆత్మీయ సమ్మేళనం అదిరిపోయే విధంగా నిర్వహించాలి.. అవసరమైతే అభ్యర్థిని ప్రకటించాలి.. లేదంటే అత్యధిక జనం తరలివచ్చే చర్యలు చేపట్టాలి.. కానీ ఇక్కడ అందుకు భిన్నంగా జరుగుతున్నట్లుగానే కనిపిస్తోంది.. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు, సత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థిగా భావించిన నాయకుడు పొంగులేటి పట్ల 'దయ' చూపించడం లేదన్నట్లుగా కనిపిస్తోంది. ఇటీవలే ఆనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆ నాయకుడు ఆత్మీయ సమ్మేళనంకు సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్ కావాల్సి ఉంది.. కానీ ఆయన ఈ ఆత్మీయ సభకు దూరమవుతున్నట్లుగా ప్రచారం జరుగుతోంది.. అందులో భాగంగానే ఆత్మీయ సమ్మేళనానికి మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు బాధ్యతలు తీసుకున్నారు.. ఆయనే అన్ని తానై చూసుకుంటున్నారు.. ఇంతకు ఇంత కథ ఎందుకుంటే.. ఈ నెల 12న సత్తుపల్లిలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం పట్ల కొంత ఉత్కంఠ నెలకొంది. ఈ సమ్మేళనానికి నమ్ముకున్నోళ్లు వస్తున్నారా..? హ్యాండ్ ఇస్తున్నారా..? అర్థం కావడం లేదు.. పూర్తి వివరాల్లోకి వెళ్తే...

2లో...

# చిన్నారులతో ఆత్మీయంగా

- విద్యార్థిగా మారి.. పాఠాలు విని
- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్
- వైరా పాఠశాలను అకస్మీకంగా తనిఖీ చేసిన కలెక్టర్



వైరా/ఖమ్మం, మార్చి,10(విజయం న్యూస్): ఆయనో కలెక్టర్.. ఆకస్మీకంగా విద్యార్థిగా మారారు.. పాఠశాలకు వెళ్లారు.. బల్లాపై కుర్చున్నారు.. పంతులు చెప్పే పాఠాలను విన్నారు.. రాసుకున్నారు.. ఆ తరువాత విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.. ఆప్యాయంగా మాట్లాడారు.. ఆత్మీయత చూపించారు.. విద్యార్థుల లక్ష్యాన్ని అడిగి తెలుసుకున్నారు. పలు సూచనలు చేశారు.. అనంతరం పాఠశాలల అభివద్ధి పనులను పరిశీలించారు. మన ఊరు-మన బడి పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ శు క్రవారం ఆకస్మిక తణిఖీ చేశారు. వైరా జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల,

2లో..




# మహిళ రిజర్వేషన్ బిల్లును పెట్టాల్సిందే..!

- పాస్ చేయకపోతే తెలంగాణ తరహాలో ఉద్యమించి సాధిస్తాం
- న్యూఢిల్లీలో కవిత నిరసన దీక్షకు నామ సంఘీభావం
- రిజర్వేషన్ బిల్లును ఈ సమావేశాల్లోనే ప్రవేశపెట్టాలి
- మాటలు కాదు చేతల్లో చేసి చూపించాలి
- కవిత నిరసన దీక్షలో కేంద్రంపై బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు మండిపాటు

ఖమ్మం ప్రతినిధి, మార్చి 10(విజయం న్యూస్) : ఇప్పటికైనా మోదీ ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లును ఈ లోక్ సభ సెషన్ లోనే ప్రవేశపెట్టి, ఆమోదించాలని, లేకుంటే తెలంగాణ తరహాలో పోరాడి మేమే సాధించుకు తీరుతామని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. బిల్లును పార్లమెంట్లో

2లో...

# మహిళా రిజర్వేషన్ బిల్లును పెట్టాల్సిందే

**మొదటి పేజీ తరువాయి..**

ఆమోదించేంత వరకు కేంద్రాన్ని వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి, ఆమోదించాలనే డిమాండ్ తో శుక్రవారం భారత జాగృతి సంస్థ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కల్వకుంట్ల కవిత చేపట్టిన నిరసన దీక్షకు మద్దతుగా నామ దీక్షలో కూర్చుని, సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ నామ మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా మహిళా రిజర్వేషన్ బిల్లు పెండింగ్ లో ఉందన్నారు. బిల్లు పాస్ అయితే చట్ట సభల్లోకి మహిళలు పెద్ద ఎత్తున అడుగు పెట్టి, ప్రజా సమస్యలపై ఎక్కువ స్థాయిలో తమ వాణి వినిపించడానికి అవకాశం ఉంటుందన్నారు. కానీ కేంద్ర సర్కార్ బిల్లు అమోదించకుండా నిర్లక్ష్యవైఖరిని అవలంభిస్తూ కావాలనే కాలయాపన చేస్తుందన్నారు. 16లో లోక్ సభలో ఈ బిల్లు కోసం కేంద్రంపై వత్తిడి తీసుకురావడం జరిగిందని, 17వ లోక్ సభలో బీఆర్ఎస్ ఎంపీలమంతా మాట్లాడం జరిగిందని చెప్పారు. పార్లమెంటరీ నాయకులు మీటింగ్ లో కూడా ఈ విషయమై ప్రస్తావించడం జరిగిందని తెలిపారు. కనీసం ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే మహిళా బిల్లును ఆమోదించి, మహిళలకు సపోర్టుగా నిలవాలని, లేకుంటే చరిత్రలో మహిళా వ్యతిరేకులుగా నిలిచిపోతారని నామ పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం మాటలు తప్ప చేతల్లో చేసి చూపించడం లేదని మండిపడ్డారు. అందుకే కవిత తెలంగాణ నుంచి ఢిల్లీ వచ్చి నిరసన దీక్షకు కూర్చోవాల్సి వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏ విధంగానైతే రోడ్ల మీదకు వచ్చి పోరాడి సాధించుకున్నామో అలాగే మహిళా రిజర్వేషన్ బిల్లును కూడా సాధించుకుంటామని నామ పేర్కొన్నారు. మహిళలంతా సమైఖ్యమై బీజేపీపై పోరాడేందుకు ఇదే మంచి సమయం, అవకాశం అన్నారు. 2014 ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లపై బీజేపీ మాట ఇచ్చి తప్పిందని, 2019 ఎన్నికల్లోనూ మళ్ళీ మాట మార్చారని నామ ధ్వజమెత్తారు. రాజ్యసభ ఆమోదించినా కేంద్రం ఎందుకు ఇన్నేళ్లు బిల్లును పెండింగ్లో పెట్టిందని నామ ప్రశ్నించారు. ప్రపంచాన్ని గమనిస్తే ఆస్ట్రేలియా పార్లమెంట్లో 30 శాతం, సౌతాఫ్రికాలో 42, స్వీడన్ 47, చైనా 25, నేపాల్ 32, యూకే 32 శాతానికి పైగా మహిళా ప్రాతినిధ్యాన్ని కలిగి ఉంటే భారతదేశంలో కేవలం 11 శాతం మంది మహిళలు మాత్రమే చట్ట సభల్లో ప్రాతినిధ్యం ఉందని నామ గుర్తు చేశారు. కవిత చేసే పోరాటానికి అండగా ఉండి, రాబోయే రోజుల్లో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని నామ స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ పార్లమెంటరీ నేత కే.కేశవరావు కూడా పాల్గొని మాట్లాడారు

# పొంగులేటికి 'దయ' చూపడం లేదా..?

**మొదటి పేజీ తరువాయి..**

ఖమ్మం జిల్లాలో సత్తుపల్లికి ప్రత్యేకమైన స్థానం ఉంది. సత్తుపల్లి కేంద్ర నుంచి ఎందరో రాజకీయ ఉద్దండలు అందించిన చరిత్ర సత్తుపల్లికి ఉంది. ప్రస్తుత రాజకీయ సమీకరణాల దృష్ట్యా ఖమ్మం జిల్లా రాజకీయాల్లో పెను మార్పులు సంభవిస్తున్న దృష్ట్యా, ఖమ్మం జిల్లాలో ప్రముఖంగా వినిపిస్తున్న పేరు పొంగులేటి శ్రీనివాసరెడ్డి. ముఖ్య నాయకుల్లో పరిచయం అక్కరలేని మనిషిగా మంచి గుర్తింపు సాధించిన పొంగిలేటి, సత్తుపల్లి నియోజకవర్గం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించబోతున్నారు. అందుకు ముహూర్తం కూడా ఖరారు చేశారు. జిల్లా ప్రజలందరూ పొంగులేటి వైపు ఆశగా ఎదురుచూస్తున్న తరుణంలో, రేపు జరగబోయే ఆత్మీయ సమ్మేళనం సత్తుపల్లి రాజకీయాల్లో పెను మార్పులు జరిగే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అయితే పొంగిలేటి నూతన పార్టీ ఆవిర్భావానికి పునాదులు వేస్తున్నట్లు మీడియాలో వార్తల వస్తున్న తరుణంలో తెలంగాణలో నూతన పార్టీ ఏర్పడితే అది పొంగులేటి సారధ్యంలో ఏర్పడితే సత్తుపల్లి రాజకీయం ఖమ్మం జిల్లాతో పాటు పెను మార్పులు చోటు చేసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్వంత నియోజకవర్గం, చాలా పట్టున్న నియోజకవర్గం కావడంతో ఆయన పార్టీ పెట్టిన, ఆత్మీయ సమ్మేళనం నిర్వహించిన భారీగా జన సమీకరణ జరుగుతుందని అందరు భావిస్తున్నారు. ఆ దిశగా ఏర్పాట్లు జరుగుతున్నాయి కూడా. ఈనెల 12న జరిగే ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు ప్రత్యేక చొరవ తీసుకుని ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. జన సమీకరణ, సభ ఏర్పాట్లు అన్ని తమ నాయకత్వంతో కలిసి భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో సత్తుపల్లిలో ఏం జరుగుతుందని అటు పార్టీల నాయకులు, ఇటు అధికారులు, ప్రజలు అసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సభ ఈ సమావేశానికి చుట్టుపక్కల రెండు మూడు నియోజకవర్గాలు తో పాటు ఆంధ్ర సరిహద్దు ప్రాంతం కావడంతో పొంగిలేటి అభిమానులు ఆంధ్రా నుంచి తరలించే అవకాశాలు ఎక్కువగా ఉన్న దృష్ట్యా భారీ అంచనాలతో తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. మిగతా సమ్మేళనాల కంటే భిన్నంగా



నిర్వహించాలని, పొంగిలేటి అనుచరులు కార్యదీక్షతో పనిచేస్తున్నట్లు తెలుస్తుంది. పొంగులేటి సొంత నియోజకవర్గం కావడంతో సత్తుపల్లి ఆత్మీయ సమ్మేళనం చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకొని ముందస్తు సమాచారంతో భారీ సంఖ్యలో జనాల హాజరవుతారని సమాచారంతో సాయంత్రం సమయంలో నాయకులకు ,కార్యకర్తలకు, విచ్చేసిన అభిమానులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా, భోజన వసంత కూడిన సౌకర్యాలు కల్పిస్తున్నారని సమాచారం. ఏర్పాట్లు లో సత్తుపల్లి నియోజకవర్గం పలు మండలాల నుంచి పొంగులేటి ముఖ్య అనుచరులతో పాటు కార్యకర్తలు నాయకులు కలిసికట్టుగా కృషి చేస్తున్నారు,

**- మట్టా 'హ్యాండ్' ఇచ్చినట్లేనా..?**

ఈనెల 12న సత్తుపల్లి నియోజకవర్గంలో పొంగులేటి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహిస్తున్న తరుణంలో ప్రజల్లో కొంత ఉత్కంఠ నెలకొంది.. ఈ సమావేశానికి కీలక పాత్ర పోషించాల్సిన పొంగులేటి ప్రధాన అనుచరుడు మట్టా దయానంద్ గత కొంత కాలంగా కనిపించడం లేదు. గతవారం కల్లూరు మండలం నారాయణపురం గ్రామంలో జరిగిన పొంగిలేటి సన్నాహక సమావేశానికి, డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ విముఖత చూపించారు. ఆనారోగ్యం వల్ల రాలేకపోతున్నారని చెబుతున్నప్పటికి ఆయన పూర్తిగా దూరంగా ఉంటున్నట్లు తెలుస్తోంది. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ తో వెళ్తేనే గెలిచే అవకాశాలుంటాయని, ఒంటరిగా వెళ్లిన, బీజేపీతో వెళ్లిన గెలిచే అవకాశాలు లేవని మట్టాదయానంద్ మొదటి నుంచి చెబుతూనే ఉన్నారు. ఈ విషయాల్లో పొంగులేటి కొంత పట్టించుకోవడం లేదనే ఆలోచనతో ఆయన కాంగ్రెస్ పార్టీ వైపు వెళ్లాలనే ఆలోచనలో ఉన్నారు. అంతలోనే ఆయనకు ఆరోగ్యం సహకరించకపోవడంతో పొంగులేటికి, ఆయన నిర్వహించే సమ్మేళనాలకు చాలా దూరమైయ్యారు. అయితే సత్తులపల్లి నియోజకవర్గంలో నిర్వహించే సభకు హాజరవుతారా..? లేదా.? అనే ఉత్కంఠ నెలకొంది. సత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థి బరిలో ఎవరు ఉంటారా..? ఉండరా..? పొంగులేటి ప్రకటిస్తారా..? లేదా..? అనేదానిపై చర్చలు జరుగుతున్న దృష్ట్యా ఆసక్తి నెలకొంది. ఇప్పటికే మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆరు చోట్ల ఆత్మీయ సమ్మేళన నిర్వహించి నప్పటికీ, సత్తుపల్లిలో ఆత్మీయ సమ్మేళనంతో కార్యకర్తల్లో, ప్రజల్లో నూతనను ఉత్తేజ నిలుపుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ శుభ పరిణామంలో నూతన పార్టీ సంబంధించిన ప్రకటన వెలుబడుతుందా..? లేదా..?రాబోయే రోజుల్లో ఏ రాజకీయ పార్టీలో చేరే అవకాశాలు ఉన్నాయో..? ఈ సభా వేదిక ద్వారా వివరిస్తారని సత్తుపల్లి ప్రజానీకం ఆశగా ఎదురుచూస్తున్నారు. రాబోయే సత్తుపల్లి అసెంబ్లీ ఎన్నికల తో పాటు పార్లమెంటు ఎన్నికల్లో పొంగులేటి మార్పులు కనిపించేలా ఖమ్మం జిల్లాలో పొంగులేటి తమ సత్తా చాటేలా అడుగులు వేస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు, ఈ సమ్మేళనం ద్వారా పొంగిలేటి ఆసక్తికరమైన వ్యాఖ్యలతో పాటు పొంగిలేటి విధివిధానాలు ప్రకటించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని జిల్లా ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు, ఈ సమ్మేళనంతో సత్తుపల్లి రాజకీయంతో పాటు ఖమ్మం జిల్లా రాజకీయం పెను మార్పులు చోటు చేసుకునే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు, ఈ తరుణంలో పొంగులేటి ఇలాంటి నిర్ణయం తీసుకొని ప్రజలందరూ ఆశీర్వాదం పొందుతారు వేచి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది,..



# చిన్నారులతో ఆత్మీయంగా

**మొదటి పేజీ తరువాయి..**

మండల ప్రాథమిక పాఠశాల, తెలంగాణ రాష్ట్ర గురుకుల విద్యాలయం, బాలికల జూనియర్ కళాశాలల్లో రూ.65 లక్షలతో జరుగుతున్న అభివృద్ధి పనులు, అదనపు గదుల నిర్మాణం, కిచెన్ షెడ్, టాయిలెట్స్, ఫ్లోరింగ్, కాంపౌండ్‌వాలు, త్రాగునీరు, సంపు, వైరింగ్ పనులను పరిశీలించి పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు.అనంతరం కలెక్టర్ వైరా మండల కేంద్రంలో పర్యటించి పలు అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణాన్ని పరిశీలించారు. నిర్మాణ పనులు ముమ్మరం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అనంతరం ఇండోర్ స్టేడియం అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగశేషు, పంచాయితీ రాజ్ ఇఇ కెవికె. శ్రీనివాస్, వైరా మునిసిపల్ ఇంచార్జి కమీషనర్ అనిత, తహసీల్దార్ అరుణ, డి.ఇ. నవీన్, మండల ఎడ్యుకేషనల్ అధికారి వెంకటేశ్వర్లు ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.



# కలెక్టరేట్ కార్యాలయంను పరిశీలించిన కలెక్టర్

**ఖమ్మం నగరం,మార్చి,10(విజయంన్యూస్)**

సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయంలో వివిధ శాఖల కార్యాలయాలను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ శుక్రవారం ఆకస్మికంగా తణిఖీ చేశారు. వైద్య ఆరోగ్య, విద్యా, మైన్స్, మైనారిటీ సంక్షేమ, జిల్లా సంక్షేమ, జిల్లా పంచాయితీ అధికారి, పౌరసరఫరాల, కార్యాలయాల్లో ఉద్యోగుల వివరాలను పరిశీలించారు. ఉద్యోగులు సమయపాలన పాటించే విధంగా అధికారులు పర్యవేక్షించాలన్నారు. ప్రతి కార్యాలయంలో ఈ%--%ఆఫీస్ విధానంలో ఫైల్స్ నిర్వహణ ఉండాలని, భవన సముదాయంలో అన్ని శాఖల ఉద్యోగులు ఐ.డిఓసిలో ఏర్పాటు చేసిన డైనింగ్ హాల్‌లో బోజనం చేయాలన్నారు. అనంతరం ఐ.డి.ఓ.సిలో ఏర్పాటు చేసిన క్రచ్చే పిల్లల సంరక్షణ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. మహిళా ఉద్యోగుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్రచ్చే కేంద్రాన్ని సద్వినియోగ పర్చుకోవాలని కలెక్టర్ తెలిపారు. మహిళా ఉద్యోగులు విధుల నిర్వహణకు ఇబ్బంది కలగకుండా వారి చిన్న పిల్లలను సంరక్షణ కేంద్రం క్రచ్చేలో సంరక్షకులకు అప్పగించి నిశ్చింతగా తమ విదులను సమర్ధవంతంగా నిర్వర్తించాలన్నారు. కలెక్టరేట్ పరిపాలన అధికారి కె.శ్రీనివాసరావు కలెక్టర్ వెంట ఉన్నారు.



# జాతీయస్థాయి ఎద్దుల బల ప్రదర్శన " మహిళ కబడ్డీ" పోటీలు

**కూసుమంచి, మార్చి 10 (విజయం న్యూస్)**

కూసుమంచి మండలం జీళ్ళచెర్వు గ్రామం లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పాలేరు నియోజకవర్గ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి/ శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దేవాలయ చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా మార్చి 30,31 ఏప్రిల్ 1వ తేదీన నిర్వహించే జాతీయ స్థాయి ఎద్దుల బల ప్రదర్శన జాతీయ స్థాయి మహిళా ప్రో కబడ్డీ పోటీల పోస్టర్ ఆవిష్కరించారు



## ఉత్తమ అంగన్వాడీ టీచర్లుగా సరస్వతి, ఆంధ్ర వాణి

**ఏన్కూరు, మార్చి 10 (విజయం న్యూస్)**

ఏన్కూరు.. మండల పరిధిలోని ఇరువురు అంగన్వాడీ టీచర్లు ఉత్తమ టీచర్లుగా ఎంపికయ్యారు. జన్నారం, సరస్వతి లచ్చగూడెం ,ఆంధ్రా వాణిలు ఉత్తమ సేవలను అందించినందుకు ఉత్తమ టీచర్లుగా ఎంపికయ్యారు. ఈ మేరకు మహిళా దినోత్సవ సందర్భంగా జిల్లా జడ్జి శ్రీనివాసరావు చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. ఉత్తమ టీచర్లుగా ఎంపికైన సరస్వతి, ఆంధ్ర వానిలను శుక్రవారం ఐసిడిఎస్ సిడిపిఓ దయామని, సూపర్వైజర్లు వెంకటమ్మ, రేఖ బాయిలు అభినందించారు.

# కంటివెలుగు వైద్యశిభిరాన్ని పరిశీలించిన కలెక్టర్

**వైరా/ఖమ్మం,మార్చి,10(విజయం న్యూస్):**

వైరా మండల కేంద్రం రాజీవ్ విద్యామిషన్‌లో ఏర్పాటు చేసిన కంటివెలుగు వైద్య శిభిరాన్ని జిల్లా కలెక్టర్ శుక్రవారం ఆకస్మిక తణిఖీ చేశారు. కంటి వెలుగు కేంద్రంలో రోజువారి నిర్వహిస్తున్న పరీక్షలు, అందిస్తున్న కళ్ళజోళ్ల వివరాలను, ప్రిస్కిప్షన్ కళ్ళజోళ్ళ ఇండెంట్‌లను కలెక్టర్ పరిశీలించారు. కంటి వెలుగు కేంద్రానికి 506 కళ్ళజోళ్లు రావడం జరిగిందని, పరీక్షలు నిర్వహించి కళ్ళజోళ్లు పంపిణీ చేయడం జరుగుతుందని, అవసరమైన వారికి ప్రిస్కిప్షన్ కళ్ళజోళ్ళను ఇండెంట్ పెట్టడం జరిగిందని వైద్యులు వివరించారు. కేంద్రంలో జిల్లా కలెక్టర్ కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా?మాలతి, కంటి వెలుగు ఇంచార్జ్ శ్రీదర్, వైద్యులు ఉదయలక్ష్మి, మాదవి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం రూరల్‌లో పొంగులేటి పర్యటన

**ఖమ్మం రూరల్ -(విజయం న్యూస్)**

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం రూరల్ మండలంలో శుక్రవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా వరంగల్ క్రాస్ రోడ్ మారుతినగర్ కాలనీకి చెందిన చిదుముల అనంతరెడ్డి కుమారుని వివాహం ఇటీవల అయినందున నూతన దంపతులను దీవించారు. నిండునూరేళ్లు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. పట్టువస్త్రాలను కానుకగా అందించారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, కార్పొరేటర్ మలీదు జగన్, అజ్మీరా అశోక్ నాయక్, సుదగాని ఉపేందర్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, గునగంటి రమేష్, ప్రవీణ్, వెంపటి రవి, యువనేత గోపి, చల్లగుండ్ల సురేష్, జాన్ పాషా (గన్) తదితరులు ఉన్నారు.





### ఖమ్మం నియోజకవర్గంలో పొంగులేటి పర్యటన

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం నియోజకవర్గంలో శుక్రవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖమ్మం నగరంలోని విజయనగర్ కాలనీ, ముస్తఫానగర్, ఎస్ఆర్ కన్వెన్షన్, రఘునాథపాలెం మండలంలోని వి.విపాలెంలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. నూతన దంపతులను దీవించారు. నిండునూరేళ్లు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. పట్టువస్త్రాలను కానుకగా అందించారు. అదే విధంగా పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థికసాయాలను అందించారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, కార్పొరేటర్లు దొడ్డా నగేష్, మలీదు జగన్, కొప్పుల చంద్రశేఖర్, దుంపల రవి, చల్లా రామకృష్ణా రెడ్డి, తోట ప్రసాదు, అల్లీపురం నాగేశ్వర రావు, మొగిలిచర్ల సైదులు, యువనేత గోపి, పిచ్చయ్య, నర్సింహా రావు, నాగరాజు యాదవ్, ఎవి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# మత్స్యసంపద పెంపు కోసం ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

## సమీక్ష సమావేశంలోఅధికారులకు సూచించిన కలెక్టర్

**ఖమ్మం, మార్చి 1(విజయం న్యూస్):**

జిల్లాలో మత్స్య సంపద పెంపుకై ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం ఐడిఓసిలోని సమావేశ మందిరంలో అధికారులు, ఆక్వా రైతులతో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన, ఆక్వా కల్చర్ జిల్లా స్థాయి సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నీలి విప్లవం, ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, సమీకృత మత్స్య అభివృద్ధి పథకంల ద్వారా మత్స్యకారుల అభివృద్ధికి చర్యలు చేపట్టుతున్నట్లు తెలిపారు. ఈ పథకాల క్రింద చేపల చెరువుల నిర్మాణం, చేపల సీడ్ హాచరీలు, చేపల సీడ్ రియరింగ్ యూనిట్ల నిర్మాణం, చేపల కల్చర్ కు ఇన్ పుట్ కాస్ట్ లకు ఎస్సి, ఎస్టీ లకు 60 శాతం, ఇతరులకు 40 శాతం సబ్సిడీ అందజేస్తున్నట్లు ఆయన అన్నారు. జిల్లాలో నీలి విప్లవం క్రింద చేపల సీడ్ రియరింగ్ యూనిట్లకు 32 దరఖాస్తులు, చేపల సీడ్ హాచరికి ఒకటి, ఆర్ఏఎస్ కి ఒక దరఖాస్తు వచ్చాయన్నారు. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన క్రింద చేప సీడ్ రియరింగ్



యూనిట్ల కొరకు 6 దరఖాస్తులు, ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన క్రింద క్రొత్త చేపల చెరువుల నిర్మాణానికి 11, ఆర్ఏఎస్ కి 3, బయో ఫ్లోక్ కి 2 దరఖాస్తులు అందినట్లు ఆయన అన్నారు. దరఖాస్తుదారులు వారి పేరుపై భూమికి క్లియర్ టైటిల్ కల్గివుండాలని, లీజుదారుడైతే కనీసం 5 సంవత్సరాల కాలపరిమితి లీజు కల్గివుండాలని ఆయన తెలిపారు. ఆక్వా రైతులకు పథకాలపై అవగాహన కల్పించాలని, వచ్చిన దరఖాస్తుల క్షేత్ర పరిశీలన ప్రక్రియ పూర్తి చేసి, త్వరితగతిన గ్రౌండింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్య అధికారి ఆంజనేయ స్వామి, జెడ్పి సిఇఓ అప్పారావు, డిఆర్డీఓ విద్యాచందన, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా నీటిపారుదల అధికారి వెంకట్రాం, మత్స్య, వ్యవసాయ, నీటిపారుదల శాఖ అధికారులు, ఆక్వా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలు ఐక్యత కలిగి రాజ్యాధికార లక్ష్యంగా అడుగులు వేయాలి

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య**

**బీసీ కులాలలో హెచ్చుతగ్గులను విడనాడి ఐక్యంగా పని చేయాలి**

**బీసీలకు సముచిత స్థానం కల్పించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు,**

**బీసీ సంక్షేమ సంఘం ద్వారా పలు సంక్షేమ పథకాలతో పాటు రిజర్వేషన్లు సాధించాం..**

**ఎస్సీ ఎస్టీ బీసీ కులాలు ఐక్యంగా రాజ్యాధికారం దిశగా అడుగులు వేసి నిజమైన అభివృద్ధి సాధించాలి**



**(సత్తుపల్లి – విజయం న్యూస్):**
ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల ప్రజలు కులాలలో ఇచ్చి తగ్గులను మాని రాజ్యాధికార దిశగా అడుగులు వేయాలని అప్పుడే నిజమైన అభివృద్ధి కనిపిస్తుందని రాజ్యసభ సభ్యులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య అన్నారు, శుక్రవారం సత్తుపల్లి పట్టణం స్థానిక శ్రీ లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన, ఖమ్మం జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ, 1973 వ సంవత్సరం నుంచి అనేక ఉద్యమాలతో అనేక సంక్షేమ పథకాలతో పాటు రిజర్వేషన్లు కల్పించడంలో బీసీ సంక్షేమ సంఘం కృషి పట్టుదల చాలా శ్వాసనీయమన్నారు, 55% జనాభా ఉన్న బీసీలను పార్లమెంట్ అసెంబ్లీ స్థానాల్లో రిజర్వేషన్ కల్పించి అభ్యర్థుల ఎంపికలో సముఖిత స్థానం కల్పించాలని వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రిలు ఆయన కోరారు, పార్లమెంట్లో బీసీల రిజర్వేషన్ చట్టం తేవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు, మన రాష్ట్రం కాకపోయినప్పటికీ బీసీ సామాజిక వర్గాన్ని గుర్తించి సముచిత స్థానం కల్పించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు, మిగతా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ ను ఆదర్శంగా తీసుకొని బీసీలకు తగిన న్యాయం చేయాలని ఆయన కోరారు, బీసీలు ఇప్పటివరకు సాధించిన విజయాలు పోరాడి సాధించుకున్న విజయాలని భవిష్యత్తులో మరింత పోరాటానికి గ్రామస్థాయి నుంచి నాయకత్వం లక్షణాలు కలిగిన వ్యక్తులను ప్రోత్సహించి ముందుకు నడపవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు, ఇప్పటికి ది ఫీజు రీయింబర్స్మెంట్, హాస్టల్ విద్యార్థులకు వసతి కల్పించడంతో పాటు రిజర్వేషన్లు సాధించిందని భవిష్యత్తులో రిజర్వేషన్ స్థానాన్ని పెంచేందుకు పార్లమెంట్లో మన వానిని వినిపించేందుకు బీసీలు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు, పలు రాష్ట్రాల్లో అమలవుతున్న రిజర్వేషన్లను మన పక్కన ఉన్న చతిస్గడ్ రాష్ట్రంలో కూడా అమలు చేయాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని పలుసార్లు కలిసినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు, ఎస్సీ ఎస్టీ బీసీ కులాలు హెచ్చుతగ్గులను వీడి అందర్నీ కలుపుకొని పోతూ. రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని, కేవలం 5% ఉన్న నిమ్మని వర్గాలు మనని పాలిస్తుంటే 75% ఉన్న మనం అభివృద్ధి చెందలేకపోతున్నామని ఆయన ఆవేదం వ్యక్తం చేశారు, రాబోయే రోజుల్లో అన్ని వర్గాల ప్రజలు ఏ కవితాటిపై ఉంది రాజ్యాధికారాన్ని సాధించాలని ఆయన కోరారు, అనంతరం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య గజిమాలతో ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాడేపల్లి కృష్ణమాచారి , రెడ్డి మల్ల వెంకటేశ్వరరావు, తెలంగాణ అధ్యక్షులు ఎర్రం సత్యనారాయణ, ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, తెలంగాణ కన్వీనర్ లాలా కృష్ణ, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, సత్తుపల్లి మాజీ ఎంపీపీ చల్లా ఎంపీపీ చల్లారి వెంకటేశ్వరరావు, మల్లెపూల వెంకటేశ్వరరావు, తో పాటు పలువురు స్థానిక బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ,ఈడీ,బేడీలకు భయపడే ప్రసక్తి లేదు

## కోడి అమరేందర్ యాదవ్



**అశ్వాపురం, మార్చి 10, (విజయ్ న్యూస్)**
మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మోడీ, ఈడి, బేడీలకు భయపడే ప్రసక్తి లేదని మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ అన్నారు. బిజెపి ప్రభుత్వ దుర్మార్గమైన పాలనపై ఎదిరించి మాట్లాడిన ప్రతిపక్ష పార్టీల ప్రజా ప్రతినిధులు, నాయకులపై ఈడి, సిబిఐ, ఐటిల నోటీసులు పంపి, వేధింపులకు గురి చేస్తూన్న బిజెపి మోడీ విధానాలను తిప్పికొట్టుటకు దేశవ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కెసిఆర్ నాయకత్వం అగ్రభాగాన నిలిచిందని, మోడీ ప్రభుత్వ కుటిల,నీచ పోకడలకు యావత్ భారత ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. పార్లమెంట్లో మహిళా బిల్లును ప్రవేశపెట్టాలని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నాకు పిలుపునిచ్చిన బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఈడి నోటీసులు ఇచ్చి ప్రజల గొంతును నొక్కాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు.మోడీ, ఈడి, బేడీలకు బిఆర్ఎస్ పార్టీ భయపడే ప్రసక్తే లేదని, భవిష్యత్తులో ప్రజల కోసం అనేక కార్యక్రమాలను ఉధృతంగా నిర్వహిస్తామని అన్నారు. అనేక రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీల ప్రజా ప్రతినిధులకు, నాయకులకు ఈడీ పేరుతో అరెస్టులు చేస్తూ,జైల్లోకి పంపి బిజెపి మోడీ ప్రభుత్వం తమ వక్రబుద్ధిని ప్రదర్శిస్తుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం ఇలాంటి దుర్మార్గమైనటువంటి ఎత్తుగడలను మానుకోకపోతే భవిష్యత్తులో ప్రజలు తగిన గుణపాతం చెప్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సూదిరెడ్డి సులక్షణ,వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు వెన్న అశోక్ కుమార్, సీనియర్ నాయకులు చుంచు రామ్మూర్తి, మండల యువజన విభాగం అధ్యక్షులు గద్దల రామకృష్ణ, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె నయీమ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు గొర్రెముచ్చు వెంకటరమణ,సర్పంచ్ కాక అశోక్,గొల్లగూడెం ఎంపీటీసీ ఎనిక రవి, మండల యువజన ఉప అధ్యక్షులు కోరేం రామారావు, సయ్యద్ యాకుబ్ అలీ, ఎండి అమర్, యండి జావీద్,మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వాళ్లేపోగు రాము,మండల యువజన విభాగం ప్రచారా కార్యదర్శి జూపెల్లి కిరణ్, నాయకులు పిట్టా శ్రీను, రావుల అజయ్, మడిపల్లి ప్రశాంత్, మడిపల్లి రమేష్, మల్లే సంపత్, బండ్ల కృష్ణ, కరకాపల్లి డేవిడ్, మందా రాంబాబు, సురేష్, కన్నెబోయేన వెంకటేశ్వర్లు, భాస్కర్, శాంసన్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బిఆర్ఎస్ అధ్యక్షుడి పెళ్లిరోజు వేడుకలు

**కారేపల్లి మార్చి10 (విజయం న్యూస్):**
కారేపల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, సుజాత ల పెళ్లి రోజు వేడుకను శుక్రవారం తన నివాసంలో మండల నాయకులు, మండల ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్, సొసైటీ వైస్ చైర్మన్ ధారవత్ మంగిలాల్, ఎంపీటీసీలు ధారవత్ పాండ్య నాయక్, బాణోత్ రమేష్, ధరమ్సోత్ శంకర్, సర్పంచ్ లు బాణోత్ కుమార్, మోగిలి ఆదినారాయణ, సొసైటీ డైరెక్టర్ లు అడ్డగోడ ఐలయ్య, మర్శకట్ల రోశయ్య, డేగల ఉపేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడొత్ నరేష్, షాదీఖాన చైర్మన్ షేక్ సఫీ, నాయకులు ముత్యాల సత్యనారాయణ, బత్తుల శ్రీనివాస్, అజ్మీర వీరన్న, శివరాత్రి అచ్చుయ్య, అడపా పుల్లారావు, పుట్ట నాగేశ్వరరావు, బాణోత్ రాందాస్, షేక్ గౌస్ పాషా, చెవుల చందు, అదేర్ల రామారావు, హుస్సేన్, అంగోత్ మత్రు, యూత్ అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘు, మండల సోషల్ మీడియా కన్వీనర్ భూక్య రాంకిషోర్ నాయక్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి బాణోత్ కోటి, యూత్ ఉపాధ్యక్షుడు గుగులోత్ హారు, గ్రామశాఖ అధ్యక్షులు బాణోత్ వీరన్న చక్రం, జాల సాంబ, వాంకుడొత్ కరణ్ సింగ్, యువజన నాయకులు అజ్మీర నాగేంద్ర, బాణోత్ చింటూ, కార్యాలయం ఇంచార్జి తొగరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రతినెల 1న వేతనాలు చెల్లించాలి

**"టియస్‌యుటిఎఫ్"**

తిరుమలాయపాలెం, మార్చి 10 (విజయం న్యూస్)
తిరుమలాయపాలెం, తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వారు ఒక ప్రకటనలో ప్రతినెల మొదటి తేదీన వేతనాలు చెల్లించాలని, టియస్ యుటియఫ్ డిమాండ్ చేసింది ప్రతినెల ఉద్యోగులకు నెల మొదటి తేదీకి చెల్లించాల్సిన వేతనాలు పదవ తేదీ వచ్చినా జమ కాకపోవటం ప్రభుత్వ అసమర్ధతను చాటుతుందని టియస్ యుటియఫ్ మండల కమిటీ విమర్శించింది, వేతనాలు సకాలంలో అందక ఇయమ్ఐ లు చెల్లించాల్సిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెనాల్టీలు చెల్లించుకోవాల్సి వస్తుందని , ఈ పరిస్థితిని మార్చి ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని, ఈ కుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లులన్నింటినీ చెల్లించాలని మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేశ్య, సతీష్ డిమాండ్ చేశారు ప్రతి నెలా మొదటి తేదీ నాడు వేతనాలు చెల్లించాలని ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నప్పటికినీ, రోజుకు కొన్ని జిల్లాల చొప్పున వాయిదాల పద్ధతిలో వేతనాలు చెల్లించడమేమిటని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు సకాలంలో వేతనాలు, పెన్షన్లు మరియు ఇతర ఏరియర్ బిల్లులు అందక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆలోచనా ధోరణి మార్చుకొని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని, ప్రతి నెలా మొదటి తేదీ నాడు వేతనాలు, పెన్షన్లు చెల్లించాలని అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# వాటర్ ట్యాంక్ ప్రారంభించిన "కాంగ్రెస్ పార్టీ" నాయకులు

**ఖమ్మం రూరల్, మార్చ్ 10 (విజయం న్యూస్)**
పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్ సమీపంలో ఉన్న మసీదులో బోరు మోటార్‌ను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ దుర్గాప్రసాద్, రాయల నాగేశ్వరరావు టిపిసిసి సభ్యులు మహమ్మద్ జావిద్, కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ బీసీ మైనారిటీ కులాల వారిని ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని కులాల, వర్గాల వారికి అండగా ఉంటుందని అన్నారు అనంతరం ముస్లిం సోదరులు వారిని ఘనంగా సత్కరించారు.





# నూతన వధువు వరులకు ఎమ్మెల్యే సండ్ర ఆశీర్వాదం

**తల్లాడ మార్చి 10 (విజయం న్యూస్):**

తల్లాడ పట్టణానికి చెందిన మందపాటి శ్రీనివాస రాజు - నాగలక్ష్మి దంపతుల ద్వితీయ కుమార్తె రూపదేవి - సాయి తేజ నూతన వధువు, వరులను ఖమ్మం వేదిక కళ్యాణ మండపంలో రాత్రి జరిగిన వివాహ వేడుకకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై, నూతన వధువు వరులను ఆశీర్వాదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సామాజిక రుగ్మతలను ఎదిరించిన మొదటి మహిళ సావిత్రిబాయి పూలే

## - డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

సమాజంలోని దురాచారాలను, అస్పృశ్యతను, మహిళలపై నిర్బంధ కట్టుబాట్లను ఎదిరించి దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా స్త్రీలను చైతన్యపరిచిన వీరవనిత సావిత్రిబాయి పూలే అని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ తెలిపారు. శుక్రవారం పండితాపురం గ్రామంలో సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మల్లీ బాబు యాదవ్ తో పాటు బిసి సంఘాల నాయకులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గొప్ప సామాజిక మార్గదర్శకురాలని, ఆనాడు వివక్ష గురవుతున్న స్త్రీలను చూసి చదువు లేకపోవడం వల్ల, స్త్రీలు విజ్ఞానవంతులు కాకపోవడం వలన అన్యాయాలకు గురవుతున్నారని భావించి, తన భర్త జ్యోతిరావు పూలే సహకారంతో ఆనాటి సనాతన వాదులను ఎదిరించి రాత్రిపూట పాఠశాల స్థాపించి దొంగతనంగా స్త్రీలకు విద్యాబోధన చేసిన వ్యక్తి సావిత్రిబాయి పూలే అని, అంటువ్యాధి వచ్చిన సమయంలో ఎంతోమంది పేదవారిని ఆదరించారని, అదే అంటువ్యాధితో 66 సంవత్సరాల వయసులో కన్నుమూశారని, అయినా ఇప్పటికీ ఆమె చూపిన మార్గదర్శకత్వంతోనే స్త్రీలు చైతన్యవంతమయ్యారని పేర్కొన్నారు. ఆమె యొక్క ఆశయాలను స్త్రీలు సాధించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పీఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు నాయక్, ఎంఆర్ పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్ మాదిగ, బిసి సంఘం నాయకులు రాయల బిక్షమయ్య గుగులోత్ రాంజీ మరియు ఐఎస్సీ, బీసీ ల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 12న పొంగిలేటి ఆత్మీయ సమ్మేళనం

## - పొంగిలేటి ముఖ్యాఅనుచరుడు మట్ట సమ్మేళనానికి దూరమా..?

## - ముమ్మర ఏర్పాట్లు చేస్తున్న మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వ విజయ్ బాబు ఆధ్వర్యంలో

## - సుమారు 10 నుంచి 15 వేల మంది హాజరవుతారని అంచనా

## - పొంగిలేటి తరపు అభ్యర్థి ఎవరని ఆసక్తి నెలకొంది

## - సత్తుపల్లి అభ్యర్థులుసమ్మేళనంలో ప్రకటించేనా మరికొంత సమయం తీసుకుంటారా..?

**సత్తుపల్లి (విజయం న్యూస్)**

ఖమ్మం జిల్లాలో సత్తుపల్లికి ప్రత్యేకమైన స్థానం ఉంది, సత్తుపల్లి కేంద్ర నుంచి ఎందరో రాజకీయ ఉద్దండులు అందించిన చరిత్ర సత్తుపల్లికి ఉంది, ప్రస్తుత రాజకీయ సమీకరణాల దృష్ట్యా ఖమ్మం జిల్లా రాజకీయాల్లో పెను మార్పులు సంభవిస్తున్న దృష్ట్యా, ఖమ్మం జిల్లాలో ప్రము ఖంగా వినిపిస్తున్న పేరు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ముఖ్య నాయకుల్లో పరిచయం అక్కరలేని మనిషిగా మంచి గుర్తింపు సాధించిన పొంగిలేటి సత్తుపల్లి నియోజకవర్గం ఆత్మీయ సమ్మేళనంతో కొత్తదనాన్ని సంతరించుకుని ఉం దా మరి కొంత సమయం వేచి చూసి మరో సమయంలో ప్రకటించే అవకాశాలు ఉన్నాయని జిల్లా ప్రజలందరూ పొంగులేటి వైపు ఆశగా ఎదురుచూస్తున్న తరుణంలో, రేపు జరగబోయే ఆత్మీయ సమ్మేళనం సత్తుపల్లి రాజకీయా ల్లో పెను మార్పులు జరిగే అవకాశాలు ఉన్నాయని రాజకీ య విశ్లేషకులు అంచనా వేస్తున్నారు, దీనికి అనుకూలంగా మీడియాలో వస్తున్న వరుస కథనాలను పరిశీలిస్తున్నట్ల యితే పొగిలేటి నూతన పార్టీ ఆవిర్భావానికి పునాదులు వేస్తున్నట్లు మీడియాలో వార్తల ఆధారంగా తెలంగాణలో నూతన పార్టీ ఏర్పడితే అది పొంగులేటి సారధ్యంలో ఏర్పడితే సత్తుపల్లి రాజకీయం ఖమ్మం జిల్లాతో పాటు పెను మార్పులు చోటు చేసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి, సత్తుపల్లిలో పొంగులేటి ముఖ్య అనుచరుడిగా వ్యవహరిస్తున్న మట్టా దయానంద్ విజయకుమార్ గత కొంతకాలంగా పొంగిలేటితో విభేదించి, గతవారం కల్లూరు మండలం నారాయణపురం గ్రామంలో జరిగిన పొంగిలేటి సన్నాహక సమావేశానికి, డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, విముఖత చూపటంతో సత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థి బరిలో ఎవరు ఉంటారు, అనేదానిపై చర్చ ఉపా చర్చలు జరుగుతున్న దృష్ట్యా, పొంగిలేటి నూతన అభ్యర్థిని ఇప్పుడే ప్రకటించారా లేదా మరి కొంత సమయం వేచి చూస్తారా అనేది ఆసక్తి నెలకొంది, ఇప్పటికే మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆరు చోట్ల ఆత్మీయ సమ్మేళన నిర్వహించి నప్పటికీ, సత్తుపల్లిలో ఆత్మీయ సమ్మేళనంతో కార్యకర్తల్లో ట్రేడర్లు ప్రజల్లో నూతనను ఉత్తేజ నిలుపుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి, ఈ శుభ దారుణంలో నూతన పార్టీ సంబంధించిన ప్రకటన వెలుబడుతుందా లేదా, రాబోయే రోజుల్లో ఏ రాజకీయ పార్టీలో చేరే అవకాశాలు ఉన్నాయో ఈ సభా వేదిక ద్వారా వివరిస్తారని సత్తుపల్లి ప్రజానీకం ఆశగా ఎదురుచూస్తుంది, ఈ సభ ఈ సమావేశానికి చుట్టుపక్కల రెండు మూడు నియోజ వర్గాలుతో పాటు ఆంధ్ర సరిహద్దు ప్రాంతం కావడంతో పొంగిలేటి అభిమానులు ఆంధ్రా నుంచి తరలించే అవకా శాలు ఎక్కువగా ఉన్న దృష్ట్యా భారీ అంచనాలతో తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు, మిగతా సమ్మేళనాల కంటే భిన్నంగా నిర్వహించాలని, పొంగిలేటి అనుచరులు కార్యదీక్షతో పని చేస్తున్నట్లు తెలుస్తుంది, పొంగులేటి సొంత నియోజకవర్గం కావడంతో సత్తుపల్లి ఆత్మీయ సమ్మేళనం చాలా ప్రతిష్టా త్మకంగా తీసుకొని ముందస్తు సమాచారంతో భారీ సంఖ్య లో జనాల హాజరవుతారని సమాచారంతో సాయంత్రం సమయంలో నాయకులకు ,కార్యకర్తలకు, విచ్చేసిన అభి మానులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా, భోజన వసం త కూడిన సౌకర్యాలు కల్పిస్తున్నారని సమాచారం, ఏర్పా ట్లులో సత్తుపల్లి నియోజకవర్గం పలు మండలాల నుంచి పొంగులేటి ముఖ్య అనుచరులతో పాటు కార్యకర్తలు నా యకులు కలిసికట్టుగా కృషి చేస్తున్నారు, రాబోయే సత్తు పల్లి అసెంబ్లీ ఎన్నికల తో పాటు పార్లమెంటు ఎన్నికల్లో పొంగులేటి మార్పులు కనిపించేలా ఖమ్మం జిల్లాలో పొం గులేటి తమ సత్తా చాటేలా అడుగులు వేస్తున్నట్లు రాజకీ య విశ్లేషకులు భావిస్తున్నారు, ఈ సమ్మేళనం ద్వారా పొంగిలేటి ఆసక్తికరమైన వ్యాఖ్యలతో పాటు పొంగిలేటి విధివిధానాలు ప్రకటించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయ ని జిల్లా ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు, ఈ సమ్మేళనంతో సత్తుపల్లి రాజకీయంతో పాటు ఖమ్మం జిల్లా రాజకీయం పెను మార్పులు చోటు చేసుకునే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తు న్నారు, ఈ తరుణంలో పొంగులేటి ఇలాంటి నిర్ణయం తీ సుకొని ప్రజలందరూ ఆశీర్వాదం పొందుతారు.

# బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతుదీక్ష




**ఏన్కూర్, మార్చి 10 (విజయం న్యూస్)**

ఏన్కూర్ బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు బొల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రైతుదీక్ష కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం జరిగింది. అనంతరం ఎమ్మార్వోకు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి మండల అధ్యక్షుడు నల్లబోతుల రమేష్ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ..బి ఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతుకు పూర్తిగా రుణమాఫీ చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాతకి రైతులకు రుణమాఫీ ఇవ్వకుండా రైతులను సంకెళ్లు వేసి కటకటాల పాలు చేసిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని, ఇలాంటి ప్రభుత్వం రైతులకు అండగా ఉండకుండా రైతులను చిన్న చూపు చూస్తుందని, బిజెపి నాయకులు రైతులకు అండగా ఉంటూ రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని, రైతు పంటలకు 24 గంటలు కరెంటు ఇస్తానని చెప్పి మూడు గంటల కరెంటు లేదని పరిస్థితిలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉందని అన్నారు. ఆనంతరం బోల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనాన్ని తెలంగాణలో ఎందుకు అమలు చేయట్లేదని, అది అమలు చేయడం వల్ల తెలంగాణలో రైతులందరికీ పంట నష్టం వచ్చిన, అతివృష్టి అనావృష్టి వచ్చిన నష్టాన్ని ఫసల్ బీమా యోజన పథకం రైతులుగా అండగా ఉంటుందని అన్నారు. ధరణి యాప్ లో కొన్ని లోపు లుసుగుకు వాటిని సరిచేసి ధరణి యాప్‌ను రైతులకు న్యాయం జరిగే విధంగా రూపొందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి నరుకుల్ల వెంకటేశ్వర్లు బిజెపి మండల నాయకులు రెంటపల్లి నారాయణ చింతనబోయిన వెంకటేశ్వర్లు వేల్పుల బిక్షం ఇలప్రోలు వెంకన్న చెరుకూరు సత్యనారాయణ జిల్లా మహిళ మోర్చ కార్యదర్శి కొనకంచి రజిత బత్తుల మోహన్ కృష్ణ బొల్లి దోషాలు కల్తి వీరస్వామి ధర్మ సూత్ రాంబాబు మళ్లీ అంజి తదితరులు పాల్గొన్నారు

# క్రీడలు లేని క్రీడా ప్రాంగణాలు

## - బోర్డులకే పరిమితం

**ఏన్కూర్, మార్చి 10 (విజయం న్యూస్)**

గ్రామీణ యువతరంలో ఉత్సాహాన్ని ప్రోత్సాహాన్ని నింపేందుకుగాను ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసింది. గ్రామపంచాయతీకి ఒకటి చొప్పున క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ కొన్ని చోట్ల స్థలాలు లేక పోవటంతో ఏర్పాటు చేయలేదు. ఏన్కూర్ మండలంలో 25 గ్రామపంచాయతీలకు గాను 19 పంచాయితీల్లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారు. అప్పటినుంచి వీటిని పట్టించుకోవడంతో అలంకారాయప్రాయంగా దర్శనమిస్తున్నాయి. కొన్నిచోట్ల గడ్డి మొలిచి అపరిశుభ్రంగా తయారయ్యాయి. క్రీడలకు సంబంధించిన క్రీడా పరికరాలు కూడా ఏర్పాటు చేయలేదు. మరోవైపు గ్రామాల్లో క్రీడాకారులు సైతం వీటిని ఉపయోగించలేకపోతున్నారనే విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వీటిని క్రీడాకారులు ఉపయోగించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.